15 . 12. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 195 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## ఆదిలాబాద్ నియోజకవర్గంలో కమలం పార్టీ ప్రభంజనం

- పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటిన పాయల్ శంకర్ అనుచరులు..
- 45 సర్పంచ్ స్థానాలు కైవసం... మిగతా చోట్ల దూకుడు..

# ఈసారి కూడా కాంగ్రెస్ దే జోరు

- తెలంగాణలో రెండో విడత పంచాయతీ ఓట్ల లెక్కింపు
- భారీ ఆధిక్యంలో కాంగ్రెస్ మద్దతుదారులు
- సాయంత్రం 5 గంటల వరకు 600కు పైగా స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు
- రెండో స్థానంలో కొనసాగుతున్న బీఆర్ఎస్
- గ్రామీణ ప్రాంతాల్లో పట్టు నిలుపుకుంటున్న కాంగ్రెస్

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 14:** తెలంగాణలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. తొలి విడతలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ, రెండో విడతలోనూ తన ఆధిపత్యాన్ని స్పష్టంగా ప్రదర్శిస్తోంది. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ మద్దతు పొందిన అభ్యర్థులు భారీ ఆధిక్యంలో దూసుకెళ్తున్నారు. రాష్ట్రంలోని 193 మండలాల పరిధిలో 3,911 గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవులకు, 29,917 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు జరిగాయి. ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు పోలింగ్ ముగిసిన వెంటనే లెక్కింపు ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. సాయంత్రం 8గంటల వరకు అందిన సమాచారం ప్రకారం, కాంగ్రెస్ మద్దతుదా రులు 1,728 సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించారు. బీఆర్ఎస్ మద్దతు






పొందిన అభ్యర్థులు 912 స్థానాల్లో గెలుపొందారు. బీజేపీ బలపరిచిన అభ్యర్థులు సుమారు 201 స్థానాల్లో, ఇతరులు, స్వతంత్రులు 484 స్థానాల్లో గెలుపొందారు. ఈ ఫలితాల సరళిని బట్టి గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ తన పట్టును మరింత బలోపేతం చేసుకుంటోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఓట్ల లెక్కింపు ఇంకా కొనసాగుతుండటంతో, తుది ఫలితాలు వెలువడటానికి మరికొంత సమయం పట్టనుంది. పూర్తి ఫలితాలపై రాత్రికి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



## దక్షిణాది భారతంలో అతిపెద్ద జాతరగా సాగే కొమురవెల్లి మల్లన్న స్వామి కళ్యాణంలో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 14:** ఆదివారం మార్గశిర రోజున కొమురవెల్లి మల్లన్న కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం స్వామివారి కోసం పట్టు వస్త్రాలు కళ్యాణంకి అందజేసిన మంత్రి కొండా సురేఖ, ఈ నేపథ్యంలో నేడు ఉదయం ఉదయం 10:45 గంటల సమయంలో మల్లన్న కళ్యాణోత్సవంకి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హరీష్, ఆలయ ఈవో వెంకటేష్ తదితరులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన్నారు అని అధికారులు తెలిపిన్నారు

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

### బీజేపీ నూతన చీఫ్ నితిన్ నబిన్ కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు

### కష్టపడి పనిచేసే కార్యకర్త అని ప్రధాని ప్రశంస

### ఆయన శక్తి, అంకితభావం పార్టీని బలోపేతం చేస్తాయని విశ్వాసం



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 14:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక నియామకం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బీహార్ మంత్రి నితిన్ నబీన్‌ను నియమిస్తూ బీజేపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పార్టీ ఆదివారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్

## రెండో దశలోనూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పుంజుకున్న బీజేపీ

- 98 స్థానాల్లో పోటీ చేసి 30 స్థానాలను కైవసం చేసుకన్న బీజేపీ
- గన్నేరువరం, మల్యాల, తంగెళ్లపల్లి, శంకరపట్నం మండలాల్లో 4 స్థానాల చొప్పున గెలిచిన బీజేపీ
- తుది దశ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించేలా బీజేపీ ప్రణాళిక
- పోటీ చేస్తున్న అభ్యర్థులకు దిశా నిర్దేశం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 14:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వెల్లడైన గ్రామ పంచాయతీ రెండో దశ ఎన్నికల ఫలితాల్లోనూ భారతీయ జనతా పార్టీ పుంజుకుంది. మొత్తం 98 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 29 స్థానాలను కైవసం చేసుకుంది. మరో 20 స్థానాల్లో రెండో స్థానంలో నిలిచింది. ఈ రెండో దశ ఎన్నికల్లో భాగంగా గన్నేరువరం మండలంలోని పీచుపల్లి సర్పంచ్ స్థానాన్ని బీజేపీ అభ్యర్థి రాజిరెడ్డిని గ్రామస్థులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. దీంతో రెండో దశ ఎన్నికల్లో బీజేపీ 30 స్థానాలను సాధించినట్లయింది. ఇక మండలాల వారీగా సాధించిన ఫలితాల విషయానికొస్తే... అత్యధికంగా గన్నేరువరంలో 5 శంకరపట్నం, మల్యాల, తంగెళ్లపల్లి మండలాల్లో నాలుగు చొప్పున గ్రామ పంచాయతీలను బీజేపీ కైవసం చేసుకుంది.



## ఓట్ల దొంగ.. గద్దె దిగు... ఢిల్లీలో భారీ ఎత్తున కాంగ్రెస్ 'ఓట్ చోరీ' నిరసన కార్యక్రమం

- ఢిల్లీ రాంలీలా మైదానంలో కాంగ్రెస్ భారీ నిరసన సభ
- ఎన్నికల సంఘం బీజేపీతో కుమ్మక్కైందని రాహుల్ ఆరోపణ
- "ఓట్ల దొంగ.. గద్దె దిగు" నినాదంతో దద్దరిల్లిన సభా ప్రాంగణం
- సత్యంతోనే మోదీ ప్రభుత్వాన్ని తొలగిస్తామన్న రాహుల్ గాంధీ
- రాబోయే రాష్ట్రాల ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం



## రామప్ప ఆలయాన్ని సందర్శించిన యునెస్కో భారత రాయబారి

**ములుగు జిల్లా వెలుతురు 14 డిసెంబర్, 2025:** పారిస్ నుంచి వచ్చిన యునెస్కో భారత రాయబారి, శాశ్వత ప్రతినిధి శ్రీ విశాల్ వీ. శర్మ 2025 డిసెంబర్ 14న తెలంగాణలోని ములుగు జిల్లా పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ వారసత్వ కేంద్రమైన రుద్రేశ్వర

## ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోంది

- ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తున్నారని కవిత ఆరోపణ
- హైదరాబాద్‌లో 7500 బస్సులను 3500కు తగ్గించారని విమర్శ
- జనంబాట కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి సమస్యల గుర్తింపు
- అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 14:** తెలంగాణలో ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత హైదరాబాద్‌లో బస్సుల సంఖ్యను 7500 నుంచి 3500కు తగ్గించారని కవిత ఆరోపించారు. కోటి మందికి పైగా జనాభా ఉన్న నగరంలో బస్సులు తగ్గించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ప్రజా రవాణా వ్యవస్థ లేకుండా హైదరాబాద్‌ను విశ్వనగరంగా ఎలా అభివృద్ధి

## కేసీఆర్‌కు హరీశ్‌రావుతో ప్రమాదం.. జాగ్రత్తగా ఉండాలి

### ఏ క్షణంలోనైనా హరీశ్ వెన్నుపోటు పొడుస్తారని హెచ్చరిక

### కేటీఆర్ సోషల్ మీడియాను డబ్బుతో నడిపిస్తున్నారని ఆరోపణ

### మంత్రి పదవిపై ఆసక్తి లేదు, టీపీసీసీ అధ్యక్షుడిగానే సంతోషమంటూ వ్యాఖ్య

### హైదరాబాద్ అభివృద్ధిపై సీఎం రేవంత్‌కు స్పష్టమైన విజన్ ఉందన్న టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 14:** మాజీ మంత్రి హరీశ్‌రావు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చాలా జాగ్రత్తగా ఉండాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్‌రావు ఏ క్షణంలోనైనా కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచే ప్రమాదం ఉందని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి కావాలనే ఆశ ఎవరికైనా

## ఓటు హక్కు వినియోగించుకున్న బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కుటుంబ సభ్యులు



**మిర్యాలగూడ వెలుతురు డిసెంబర్ 24:** రెండవ విడత సర్పంచ్ ఎన్నికల్లో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కుటుంబ సభ్యులు నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలంలోని తెట్టెకుంట గ్రామంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఎన్నికల్లో ఓటు వేయడం ప్రతి ఒక్కరి భాధ్యత అని ప్రజాస్వామ్యం దేశంలో ఓటు పెద్ద ఆయుధం అనీ లింగంగౌడ్ పేర్కొన్నారు.ప్రతీ ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలనీ,ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఓటు వేస్తేనే చైతన్య వంతమైన ప్రజాస్వామ్యానికి నాంది పలుకుతామని అన్నారు.

## ఆదిలాబాద్ నియోజకవర్గంలో కమలం పార్టీ ప్రభంజనం




**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 14:** ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోనీ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు కాషాయం పార్టీకి పట్టం కట్టి ఆదరించారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ నాయకత్వంలో మెజారిటీ గ్రామపంచాయతీలు కైవసం చేసుకుని ప్రభంజనం సృష్టించారు. సర్పంచ్ స్థానాల్లో కాకుండా వాడు స్థానాల్లో తిరుగులేని మెజార్టీ సాధించి బిజెపి పార్టీ జెండా రెప రెప లాడించారు. కాషాయ దళంలో విజయోత్సవ సంబరాలు మినంటాయి. ఆదిలాబాద్, బోరజ్, సత్నాల బేల, జైనథ్ , బేల మండలాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించి పంచాయతీలో కమలం జెండా ఎగరవేశారు... ఇంకా కొనసాగుతున్న ఓట్ల లెక్కింపు..

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ పార్లమెంటరీ బోర్డు ఈ నియామకానికి ఆమోదం తెలిపిందని ఆయన పేర్కొన్నారు. "బీజేపీ పార్లమెంటరీ బోర్డు, బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్ నబీన్‌ను పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించింది" అని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. 45 ఏళ్ల నితిన్ నబీన్ ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడు ఆయనకు జాతీయ స్థాయిలో పార్టీ బాధ్యతలు అప్పగించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో ఈ నియామకం ముఖ్యమైనదిగా భావిస్తున్నారు. ఇప్పటివరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా కొనసాగిన సంగతి తెలిసిందే. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీహార్ మంత్రి నితిన్ నబిన్ నియమితులయ్యారు. ఈ నియామకంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. నితిన్ నబిన్‌ను కష్టపడి పనిచేసే కార్యకర్తగా, యువ నాయకుడిగా మోదీ అభివర్ణించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, "నితిన్ నబిన్ జీ కష్టపడి పనిచేసే కార్యకర్తగా తనను తాను నిరూపించుకున్నారు. ఆయనకు సంస్థాగతంగా అపారమైన అనుభవం ఉంది. బీహార్‌లో పలుమార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఆయన రికార్డు ఆకట్టుకుంటుంది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ఆయన ఎంతో శ్రద్ధగా పనిచేశారు" అని కొనియాడారు. "నితిన్ నబిన్ వినయపూర్వక స్వభావం, క్షేత్రస్థాయిలో పనిచేసే శైలి అందరికీ తెలిసిందే. రానున్న కాలంలో ఆయన శక్తి, అంకితభావం మన పార్టీని మరింత బలోపేతం చేస్తాయని నేను విశ్వసిస్తున్నాను. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టినందుకు ఆయనకు నా శుభాకాంక్షలు" అని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు.

## రెండో దశలోనూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పుంజుకున్న బీజేపీ

తొలిదశ ఎన్నికల్లో 42 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. మరో 8 స్థానాల్లో గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థులు బీజేపీలో చేరారు. రెండో దశ ఫలితాలను కలిపితే ఇప్పటి వరకు 79 స్థానాలను బీజేపీ వశమయ్యాయి. ఈనెల 17న జరగబోయే తుది దశ ఎన్నికల్లో అత్యధిక పంచాయతీలను కైవసం చేసుకోవాలని కేంద్ర మంత్రి ప్లాన్ రూపొందించారు. ఈ మేరకు మండలాల వారీగా బీజేపీ బలపర్చిన అభ్యర్థులు గట్టి పోటీ ఇస్తున్న గ్రామాలను లిస్ట్ చేశారు. ఆయా పంచాయతీల్లో పోటీ చేసే అభ్యర్థులు విజయం సాధించేందుకు అవసరమైన సహాయ సహకారాలను సంపూర్ణంగా అందించారు. చివరి రెండ్రోజులు ఆయా అభ్యర్థులంతా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా బండి సంజయ్ వారికి సూచించారు.

## ఓట్ల దొంగ.. గద్దె దిగు... ఢిల్లీలో భారీ ఎత్తున కాంగ్రెస్ 'ఓట్ చోరీ' నిరసన కార్యక్రమం

ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఢిల్లీలోని రాంలీలా మైదానంలో 'ఓట్ల దొంగ.. గద్దె దిగు' పేరిట భారీ నిరసన సభ నిర్వహించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, సోనియా గాంధీ సహా పలువురు సీనియర్ నేతలు, వేలాది మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ... కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) బీజేపీ ప్రభుత్వంతో కుమ్మక్కైందని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి.. బీజేపీ కోసం పనిచేస్తున్నారని రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. "సత్యానికి, అసత్యానికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో ఎన్నికల సంఘం బీజేపీ వైపు నిలబడింది. బీజేపీ ఎన్నికల సమయంలో రూ.10,000 పంపిణీ చేసినా ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు" అని ఆయన విమర్శించారు. తాము సత్యం వైపు నిలబడి నరేంద్ర మోదీ-ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని ధీమా వ్యక్తం చేశారు. "అధికారం ఉన్నవారినే ప్రపంచం గౌరవిస్తుందని, సత్యానికి విలువ లేదని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ భావన. కానీ మా సిద్ధాంతం ప్రకారం సత్యమే అత్యంత ముఖ్యమైనది. ఆ సత్యంతోనే మేము మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని దేశం నుంచి తొలగిస్తాం" అని రాహుల్ ప్రతిజ్ఞ చేశారు. బీహార్‌లో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'తో ప్రారంభమైన 'ఓట్ల చోరీ' ప్రచారాన్ని దేశవ్యాప్తంగా ఉద్ధృతం చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. గతంలో కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలలో ఓట్ల జాబితాలో అవకతవకలు జరిగాయని రాహుల్ ఆరోపించగా, ఈసీ వాటిని నిరాధారమైనవని కొట్టిపారేసింది. 2026లో అసోం, కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ఈ అంశాన్ని సజీవంగా ఉంచాలని కాంగ్రెస్ భావిస్తోంది.

## రామప్ప ఆలయాన్ని సందర్శించిన యునెస్కో భారత రాయబారి

రామప్ప ఆలయాన్ని సందర్శించారు. ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతోన్న సంరక్షణ, పరిరక్షణ చర్యలను ఆయన సమీక్షించారు. యునెస్కోకు సంబంధించిన ప్రతిష్ఠాత్మక ప్రపంచ వారసత్వ కమిటీ 46వ సెషన్‌కు శ్రీ విశాల్ వీ. శర్మ చైర్మన్‌గా వ్యవహరించారు. ఈ కీలక పదవిని నిర్వహించిన మొదటి భారతీయుడు. ఇటీవల ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన ఇంటర్ గవర్నమెంటల్ కమిటీ ఫర్ సేఫ్‌గార్డింగ్ ది ఇంటాంజబుల్ కల్చరల్ హెరిటేజ్ 20వ సెషన్‌కు కూడా ఆయన అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలోనే దీపావళిని యునెస్కోకు చెందిన ఐసీహెచ్ జాబితాలో చేర్చారు. 2021లో రాయబారి విశాల్ వీ. శర్మ సారథ్యంలోనే రామప్ప ఆలయం కూడా ప్రపంచ వారసత్వ జాబితాలో చేరింది. ఇన్‌కోయిస్ (ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్) కార్యక్రమం కోసం హైదరాబాద్ వచ్చిన ఆయన.. పరిరక్షణ చర్యలను సమీక్షించేందుకు ములుగు జిల్లాలో పర్యటించారు. ఏఎస్ఐ నుంచి డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్టు డాక్టర్ హెచ్.ఆర్. దేశాయ్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజికల్ ఇంజనీర్ శ్రీ కృష్ణ చైతన్య, అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్టు డాక్టర్ రోహిణి పాండే-అంబేద్కర్, ఇన్‌కోయిస్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ శ్రీ నాగోజీరావు తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

## ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోంది

చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్టోబర్ 25 నుంచి 'జనంబాట' పేరుతో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు కవిత వెల్లడించారు. పంచాయతీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ పర్యటనలో అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో వీధికుక్కల బెడద ఎక్కువైందని, పారిశుద్ధ్య కార్మికుల కొరతతో చెత్త పేరుకుపోతోందని కవిత అన్నారు. సీతాఫల్‌మండి ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులతో పాటు, అంబర్‌పేట-ముషీరాబాద్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. నగర ప్రజలకు కొండపోచమ్మ సాగర్ నుంచి తాగునీరు అందించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆమె కోరారు.

## కేసీఆర్‌కు హరీశ్‌రావుతో ప్రమాదం.. జాగ్రత్తగా ఉండాలి

ఉంటుందని హరీశ్‌ను ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. ఈరోజు ఢిల్లీ పర్యటనలో ఉన్న మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్‌కు భవిష్యత్తు ఉంటే కవిత ఎందుకు బయటకు వస్తారని ప్రశ్నించారు. మాజీ మంత్రి కేటీఆర్ తనకున్న డబ్బుతో సోషల్ మీడియాను మ్యానేజ్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాలేదని, వారు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, పార్టీ వ్యవహారాలపైనా మహేశ్ గౌడ్ స్పందించారు. కేబినెట్ ప్రక్షాళనపై కసరత్తు జరుగుతోందని, తుది నిర్ణయం అధిష్ఠానానిదేనని స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవిపై ఆసక్తి లేదని, టీపీసీసీ అధ్యక్షుడిగానే ఎంతో సంతోషంగా ఉన్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ అభివృద్ధిపై స్పష్టమైన విజన్ ఉందని, హైదరాబాద్‌ను ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, రాబోయే ఏ ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ సునాయాసంగా గెలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# పంచాయతీ ఎన్నికల - 2025 రెండో విడత ఫలితాలు తెలంగాణ గ్రామీణ రాజకీయాల్లో స్పష్టమైన మార్పుకు సంకేతంగా నిలిచాయి

**- టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 14:** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులే ఘన విజయం సాధించడం, గ్రామీణ ఓటర్లు ప్రభుత్వ పాలనపై వ్యక్తం చేసిన విశ్వాసానికి ప్రతిబింబంగా నిలిచింది ఈ ఫలితాలపై టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ఫలితాలపై హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజలు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని మహేష్ గౌడ్ తెలిపారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను ఒకే వేదికపై సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు విస్తరించిన ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేయడం ఈ విజయానికి ప్రధాన కారణమని ఆయన స్పష్టం చేశారు ప్రజల ఆశయాలకు అద్దం పట్టే విధంగా వచ్చిన ఈ తీర్పు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల గ్రామీణ ప్రజల్లో ఏర్పడిన సంతృప్తిని మరోసారి రుజువు చేసిందని టీపీసీసీ చీఫ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అమలవుతున్న ప్రజాపాలన, సంక్షేమ-అభివృద్ధి పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్న తీరు ఈ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపించిందని పేర్కొన్నారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయపరిచిన పాలన ప్రజలకు నమ్మకాన్ని కలిగించిందని ఆయన అన్నారు. గ్రామస్థాయి సమస్యలను గుర్తించి, వాటి ఎప్పటికపుడు పరిష్కారానికి ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు అనుకూలంగా మారిందని మహేష్ గౌడ్ విశ్లేషించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తీసుకుంటున్న నిర్ణయాలు గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసాన్ని మరింత పెంచాయని చెప్పారు. ప్రజలను నేరుగా కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే పద్ధతి పార్టీ బలాన్ని పటిష్ఠం చేస్తోందని పేర్కొన్నారు. "సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి" అనే నినాదానికి ప్రజలు పట్టం కట్టారని, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఘన విజయం దీనికి స్పష్టమైన ప్రతీక అని మహేష్ గౌడ్ అన్నారు. మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం గ్రామ పాలనా వ్యవస్థలో కొత్త దిశను సూచిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా ప్రతిఫలించిందని కూడా పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలు అభివృద్ధి - సంక్షేమాన్ని కేంద్రంగా నిర్ణయాలు తీసుకుంటున్న తీరు, తెలంగాణలో నూతన రాజకీయ సంస్కృతికి నాంది పలుకుతోందని టీపీసీసీ అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచిందని, గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మహేష్ గౌడ్ తెలిపారు. సర్పంచ్ ఎన్నికల తొలి, రెండో విడత ఫలితాలు ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై గ్రామీణ స్థాయిలో ఏర్పడిన అనుకూల వాతావరణానికి అద్దం పడుతున్నాయని, ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన ధృవీకరించారు.

ఢిల్లీ:

## మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్

- ఫోర్త్ సిటీ అభివృద్ధి అయితే ఏ రాష్ట్రం కూడా మనతో పోటీ పడలేదు
- సీఎం కి విజన్ ఉంది
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 10కిలోల దొడ్డు బియ్యం తప్ప సంక్షేమం లేదు
- మా పాలన పట్ల తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారు
- మనం ఇచ్చినన్ని సంక్షేమ పథకాలు ఎక్కడ లేవు
- కవిత బ్యాటింట్ దంచికోడుతుంది
- ప్రజలు కూడా నమ్ముతున్నారు
- అధికారం లేకపోతే ప్రాంతీయ పార్టీల మనుగడ కష్టం
- దేవగౌడ లాంటివాడే నిలబెట్టుకోలేకపోయాడు
- హరీష్ రావు దెబ్బ కొడతాడు
- జైలుకు పోయివచ్చిన సీఎం కావాలని కవిత అనుకుంటుంది
- సీఎం కావాలని అందరికి ఆశ ఉంటుంది.
- ఆశ ఉండాలి కానీ అత్యాశ ఉండొద్దు
- కెసిఆర్ కు ఉన్న ఇమేజ్ ఆ కుటుంబంలో ఎవరికి రాలేదు
- చంద్రబాబు కిందమీదపడ్డ పెట్టుబడిదారులు హైదరాబాద్ కే వస్తున్నారు
- హైదరాబాద్ అన్నివిధాలా బాగుంది, సీఎం విజన్ తో భూమ్ పెరుగుతుంది
- మహారాష్ట్ర నుంచి వలసలు పెరిగాయి
- వచ్చే అసెంబ్లీ ఎన్నికలు కాంగ్రెస్ కి నల్లేరు మీద నడకే
- మళ్ళీ గవర్నమెంట్ రావడమనేది చాలా సులభమైన విషయం
- బిఆరెస్ కి భవిష్యత్ ఉంటే కవిత బయటకు ఎందుకు వస్తుంది
- నానాటికి బిఆరెస్ బలహీనపడుతుంది
- బిఆర్ ఎస్ కి గ్రౌండ్ లో క్యాడర్ లేదు
- జూబ్లీహిల్స్ లో ప్రచారం చేసిన ఓడిపోతామని తెలిసే కెసిఆర్ ప్రచారానికి రాలేదు
- డబ్బులున్నాయ్ కాబట్టి సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ నెట్టుకొస్తున్నాడు
- తెలంగాణ లో బీజేపీ ఎప్పటికి అధికారంలోకి రాదు
- SIR తో సామాన్యులు ఇబ్బందిపడుతున్నారు
- మహేష్ కుమార్ గౌడ్

## 16వ వార్డుకు 'కుషాయిగూడ డివిజన్'గా పేరు మార్చాలని డిమాండ్

**- రేపు కాప్రా సర్కిల్‌కు 'చలో జి హెచ్ ఎం సి' కార్యక్రమం**




**కుషాయిగూడ, డిసెంబర్ 15 వెలుతురు:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ వార్డును 'కుషాయిగూడ డివిజన్'గా పేరు మార్చాలని డిమాండ్ చేస్తూ కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో (15వ తేదీ సోమవారం) ఉదయం కాప్రా సర్కిల్ వద్ద 'చలో జి హెచ్ ఎం సి' కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు స్థానిక ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం కుషాయిగూడ బస్ స్టాండ్ వద్ద, క్షేత్రపాలకుడైన భారీ హనుమాన్ విగ్రహం సాక్షిగా కుషాయిగూడకు చెందిన కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమం చేపట్టారు. 16వ వార్డును కుషాయిగూడ డివిజన్‌గా పేరు మార్చాలని నినాదాలు చేస్తూ తమ డిమాండ్‌ను ఘనంగా వినిపించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,ఎంపల్లి పద్మా రెడ్డి, నాయకులు పనగట్ల చక్రపాణి గౌడ్, సారా అనిల్ ముదిరాజ్, గంప కృష్ణ, చల్ల ప్రభాకర్, యావపురం రవి, సారా వినోద్ ముదిరాజ్, చల్లా వెంకటేష్, కనకరాజు గౌడ్, కాసుల సురేష్ గౌడ్, బింగి బిక్షపతి గౌడ్, జనార్ధన్, రాకేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. కుషాయిగూడకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని, అధికార యంత్రాంగం స్పందించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## తెలంగాణలో బహుజన సామ్రాజ్యానికి పునాదులు వేసిన బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- హైదరాబాద్ లోని ఎల్బీ నగర్ కామినేని ఆసుపత్రి వద్ద జరిగిన సర్వాయి పాపన్న విగ్రహిష్కరణ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 14:** తెలంగాణ మట్టి పౌరుషానికి ప్రతీక, తెలంగాణ ప్రాంతంలో బహుజన రాజ్యం కోసం పునాదులు వేసినది సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. ఆదివారం రోజున హైదరాబాద్ ఎల్బీనగర్ లోని కామినేని హాస్పిటల్ వద్ద జరిగిన సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని లింగం గౌడ్ మాట్లాడుతూ 17వ శతాబ్దంలో మొఘల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పాపన్న అని ఆయన పోరాటాలు అణగారిన వర్గాల ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని నింపాయని ఆయన ధైర్య సాహసాలు ప్రజా పోరాటాలు తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని పొందుతాయని బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం మొగల్ వలసవాదుల ఆధిపత్యానికి వారి యొక్క నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు.

## మెగా రిసో ఫాస్ట్ టాలెంట్ టెస్ట్ పేరుతో విద్యార్థుల దగ్గర నుంచి వసూలు చేసిన రూ.300 తిరుగు విద్యార్థులకు చెల్లించాలీ.

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 14:** రిజోనెన్సు కాలేజీలు,స్కూల్స్ మెగా రిసో ఫాస్ట్ టాలెంట్ టెస్ట్ పేరుతో విద్యార్థుల దగ్గర నుంచి రిజిస్ట్రేషన్ ఫీజుతో రూ.300 వసూలు చేశారని వసూలు చేసిన డబ్బులు వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులకు తిరిగి ఇవ్వాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం టాలెంట్ టెస్ట్ లు నిర్వహించరాదనే నిబంధన ఉన్న నిబంధనలకు వ్యతిరేకంగా, ప్రభుత్వం నుంచి గానీ విద్యా శాఖ నుంచి గానీ స్కూలకు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే ఇష్టారాజ్యంగా వ్యవహారించడం సరికాదని అన్నారు.

## హయత్నగర్ టైగర్స్ కుంగ్ -ఫు అకాడమీ విద్యార్థుల ప్రతిభ

**- ఘనంగా 5వ జాతీయ స్థాయి కుంగ్-ఫు కరాటే, టైక్వాండో ఛాంపియన్షిప్**




**హయత్ నగర్ వెలుతురు 14 డిసెంబర్ 2025:** హైదరాబాద్ జీడిమెట్ల,షాపూర్ నగర్ ఎం జి గార్డెన్ లో చరణ్ సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఐదవ జాతీయస్థాయి కుంగ్ ఫు కరాటే ఛాంపియన్షిప్ నిర్వహించరు. ఈ యొక్క పోటీలలో హయత్ నగర్ కు మాస్టర్ యం శివ గౌడ్ తెలిపారు. టైగర్స్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు ఈ యొక్క పోటీల్లో 9 మంది విద్యార్థులు పాల్గొన్నారు అండర్ 14వ కూటమి విభాగంలో ఐదుగురు విద్యార్థులు వి. విష్ణు తేజ గోల్డ్ మెడల్ కే సాయి చందు సిల్వర్ మెడల్. ఆర్. మనోజ్ వి. త్రిలోచన్ యం. సృజన్ బ్రంజ్ మెడల్,14వ కాటస్ విభాగంలో ఎన్.జాశ్రీత్ సాయి. కె. లోకేష్. కె. దీక్షిత్ గోల్డ్ మెడల్ మరియు యం. శ్రీనిదీ సిల్వర్ మెడల్ సాధించారు అలాగే అకాడమీ రాష్ట్ర కార్యదర్శి మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులకు చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడుతుందని మంచి ఆరోగ్యం క్రమశిక్షణ ఆత్మ రక్షణ శరీర దృఢత్వం గుండె ధైర్యము మంచి మేధస్సు ఎవరైనా మనపై దాడి చేసినప్పుడు తమకు తాము రక్షించుకోవచ్చు అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కోచ్ మునుకుట్ల శివ మాస్టర్స్ వారి యొక్క గౌడ్ మరియు విద్యార్థులను తల్లిదండ్రులు అభినందించారు.

## ఆరుట్ల గ్రామంలో బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానిపాటి శోభ కుమార్ ప్రచారం

- జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించండి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాను
- బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానిపాటి శోభ కుమార్



ఆరుట్ల ఏడవ వార్డులో ప్రచారం చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి మానిపాటి శోభా కుమార్ వార్డు అభ్యర్థి రావుల జంగయ్య



ఆరుట్ల ఆరో వార్డులో ప్రచారం చేస్తున్న వార్డు అభ్యర్థి పున్నం రాము

**మంచాల వెలుతురు డిసెంబర్ 14:**

మంచాల మండలం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఆరుట్ల గ్రామంలో బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీసర్పంచ్ అభ్యర్థి మానిపాటి శోభ కుమార్ గ్రామంలో ని 7వవార్డు, 9వవార్డు, 12వవార్డు, 6వవార్డులలో సుడిగాలి పర్యటన చేస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మానిపాటి శోభ కుమార్ మాట్లాడుతూ సర్పంచి అభ్యర్థి గుర్తు కత్తెర గుర్తుకు వార్డు సభ్యుల గుర్తులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని పూర్తిస్థాయిలోఅభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీ నియర్ నాయకుడు మాడుగుల కృ ష్ణ గౌడ్ 7వవార్డు రావుల జంగయ్య 6వ వార్డుఅభ్యర్థి పున్నంరాము 12 వ వార్డు అభ్యర్థి దండు చంద్రశేఖర్ రెడ్డి 9వ వార్డు అభ్యర్థి నూకం రాజు ముదిరాజ్ నాయకులు సహకార సంఘం మాజీ చైర్మన్ మొద్దు సికిందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ తాళ్ల శ్రీనివాస్ గౌడ్ పాండాల జంగయ్యగౌడ్ బర్మల వెంకటేష్ లొంగరియాదగిరి తదితరు లు పాల్గొన్నారు

## ఆరుట్లలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానిపాటి అనిత వెంకటేష్ ప్రచారం

- జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో నన్ను దీవించి సర్పంచిగా గెలిపించండి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా
- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానిపాటి అనిత వెంకటేష్



ఆరుట్ల 12వ వార్డులో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అనిత వెంకటేష్ వార్డు అభ్యర్థి మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్



ఆరుట్ల ఏడవ వార్డులో ప్రచారం చేస్తున్న వార్డు అభ్యర్థి ఆర్ల శ్రీకాంత్



ఆరుట్ల 9 వ వార్డులో ప్రచారం చేస్తున్న వార్డు అభ్యర్థి మార సురేష్

**మంచాల వెలుతురు డిసెంబర్ 14:**

మంచాల మండలం సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మానిపాటి అనిత వెంకటేష్ 12వ వార్డు 7వార్డు 9వ వార్డు 13వ వార్డు 6వ వార్డు 5వ వార్డులలో అలుపెరుగని పర్యటన చేస్తూ సర్పంచ్ అభ్యర్థి గుర్తు ఉంగరం గుర్తు వార్డు సభ్యుల గుర్తుకు ఓటు వేసి వారి మెజార్టీతో గెలిపించాలని కోరుతూప్రచారం జోరుగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మానిపాటి అనిత వెంకటేష్ మాట్లాడుతూ ఆరుట్ల గ్రామ ప్రజలు నన్ను దీవించి సర్పంచిగా గెలిపిస్తే ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాను అని అన్నారు ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రావుల భాష 12వ వార్డు అభ్యర్థి మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ 7వ వార్డు అభ్యర్థి ఆర్ల శ్రీకాంత్ 9వ వార్డు అభ్యర్థి మర సురేష్ 6వ వార్డు అభ్యర్థి చెన్నగోని శంకర్ ముదిరాజ్ 5వ వార్డు అభ్యర్థి సుంకరివాణి ప్రవీణ్ గౌడ్ 13వ వార్డు అభ్యర్థి కోరే యాదమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల రాఘవ పాండాల యాదయ్య గౌడ్ గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ అంతటి రాజు గౌడ్ కావలి రమేష్ ముదిరాజ్ మార లక్ష్మణ్ చిందం ఐలయ్య ఎన్నదుల మహేష్ బుడిగల పరమేష్ వప్పరి కుమార్ ఎన్నుదుల సురేష్ ఆమంచ జగన్ ఎన్నదుల మదు మారగోని శివ గౌడ్ రావుల మహేష్ రావుల నాగరాజు మహిళలు మహమ్మద్ షబీనా బేగం స్వప్న ఉమా యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఇటీవల విద్యాశాఖ విడుదల చేసిన పదో తరగతి పరీక్షల టైం టేబుల్ను సమీక్షించి సవరించాలి

- పాఠశాల డైరక్టర్ కు విజ్ఞప్తి చేసిన బాలల హక్కుల సంక్షేమ సంఘం (బిహెచ్ఎస్ఎస్)
- 2026 ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల టైమ్ టేబుల్ పై బాలల హక్కుల సంక్షేమ సంఘం అభ్యంతరం వ్యక్తంచేసింది.





**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 14:**

పదో తరగతి పరీక్షలు నెలరోజుల పరీక్షలు పాటు నిర్వహించడంలో ఎలాంటి హేతుబద్ధత లేదని పరీక్షకు పరీక్షకు గరిష్టంగా 4 రోజుల వ్యవధి ఉందని, సాంఘిక శాస్త్రం పరీక్షకు 5 రోజుల వ్యవధి ఉందనీ ఇది విద్యార్థుల మానసిక స్థాయిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట అధ్యక్షులు డా గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ తెలిపారు. పాఠశాల విద్యా డైరెక్టర్ చెప్పినట్లు ఈ విధానం విద్యార్థుల మానసిక వత్తిడి తగ్గించడం అటుంచి విద్యార్థుల విలువైన సమయాన్ని వృధాచేయడమే జరుగుతుందని వారున్నారు. పరీక్షకు పరీక్షకు ఎక్కువ రోజుల వ్యవధి ఉండడం వల్ల విద్యార్థులు బాగా చదువుకొని పరీక్షలు వ్రాయుటకు అవకాశం ఉంటుందని చెప్పడం ఒక "ఆదర్శం" మాత్రమే అని వారున్నారు. ప్రాక్టికల్ గా ఆలోచిస్తే ఇది విద్యార్థులకు విసుగు, నిరుత్సాహం కల్గిస్తుంది. విద్యార్థుల విలువైన సమయాన్ని దుర్వినియోగం చేస్తుంది. విద్యార్థుల్లో ఒకరకంగా తీవ్ర మానసిక ఆందోళన కలిగించనుందని వారు అన్నారు. మార్చి 14 నుండి పరీక్షలు అంటేనే విద్యార్థులు వారం పదిరోజుల ముందునుండే స్కూల్ కు రావడం తగ్గిస్తారు. స్కూల్లో వాళ్లను రప్పించడం ఎత్తయితే వారు తరగతి గదిలో కూర్చోవడము గగనం అవుతుంది. ఈ పరిస్థితుల్లో పాఠ్యాంశాలు రివిజన్ చేయడానికి ఉపాధ్యాయులు నానా యాతన పడాల్సి వస్తుంది. ఇది ప్రాక్టికల్ గా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న విషయమే. కాబట్టి ఇప్పటిలాగానే పరీక్షకు పరీక్షకు ఎక్కువ రోజులు వ్యవధి లేకుండా త్వరగా పరీక్షలు ముగిసేలా టైం టేబిల్ను సవరించాలని ఉపాధ్యా యులు, విద్యార్థులు కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మెజారిటీ తల్లిదం డ్రులు, విద్యార్థుల, ఉపాధ్యాయుల అభిప్రాయాలు సేకరించడం జరిగిందని వారున్నారు. పరీక్షల మధ్య ఎక్కువ విరామం ఉంటే సమయాన్ని దుర్వినియోగం చేయడానికి అవకాశం ఉండి, విద్యార్థుల్లో ఒత్తిడి, ఆందోళన పెరుగుతుందన్నారు. కావున నెల రోజుల పాటు నిర్వహించే పరీక్షల షెడ్యూల్ను సమీక్షించాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ను బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) విజ్ఞప్తి చేసింది.

## రాజకీయ ప్రస్థానంలో యువతరం.. పల్లెల్లో కొత్త పర్వం!

రాజకీయాల వైపు యువత ఆసక్తి..

ఎన్నడూ లేని విధంగా ఈ యెడు రాజకీయాల్లోకి యువత...

వార్డు మెంబెర్స్ నుండి సర్పంచ్ వరకు పోటీలో యువత...

ఒకప్పుడు ఓటు వేయడానికి కూడా ఆసక్తి చూపని యువత...

నేడు ప్రత్యక్ష రాజకీయ రంగ ప్రవేశం...

చదువులు తప్పా.... రాజకీయాలు తెలియని యువత...

ఈ పంచాయతీ ఎన్నికల్లో యువత దే పై చేయి...

రానున్న అన్ని ఎన్నికలల్లో ఆసక్తి చూపనున్న యువత...

యువత తో మార్పు చెందేనా...?



రంగ కవిత గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫర్

వెలుతురు జాతీయ తెలుగు దినపత్రిక



రాజకీయ చదరంగంలో కొత్త పావులు కదులుతున్నాయి. ఎవరూ ఊహించని విధంగా యువతరం రాజకీయ రంగస్థలంపై తమదైన ముద్ర వేసేందుకు సిద్ధమవుతోంది. ఒకప్పుడు ఎన్నికలంటే సెలవు దినంగా భావించి, ఓటు హక్కు వినియోగించుకోవడానికే బద్ధకించిన యువత, నేడు ఏకంగా పాలనా పగ్గాలు చేపట్టేందుకు పోటీ పడుతుండటం రాష్ట్రంలో అన్ని జిల్లాలలో కనిపిస్తున్న ఒక అద్భుతమైన సామాజిక పరిణామం. ఇది కేవలం పంచాయతీ ఎన్నికలకే పరిమితమైన తాత్కాలిక ఉత్సాహం కాదు, సమాజంలో వేళ్లానుకుంటున్న ఓ నిశ్శబ్ద విప్లవానికి సంకేతం.

### నిశ్శబ్దాన్ని వీడిన యువతరం

ఇంతకాలం యువత రాజకీయాలకు దూరంగా ఉండటానికి అనేక కారణాలున్నాయి. అవినీతి, బంధుప్రీతి, ధనస్వామ్యం వంటివి చూసి రాజకీయాలంటేనే అసహ్యించుకున్న తరం వారిది. కానీ, అదే యువత ఇప్పుడు ఆ బురదను ప్రక్షాళన చేసేందుకే తాము రావాలనే నిర్ణయానికి రావడం గమనార్హం. సామాజిక మాధ్యమాల ద్వారా పెరిగిన అవగాహన, తమ గ్రామంలోని సమస్యలపై స్పందించాలన్న తపన, ప్రచార ఆర్భాటాలు, హామీలకే పరిమితమైన నాయకత్వంపై విసుగు.. ఇవన్నీ వారిని రాజకీయాల వైపు నడిపిస్తున్నాయి. కేవలం ఓటర్లుగానే మిగిలిపోకుండా, శాసించే శక్తిగా ఎదగాలన్న ఆకాంక్ష వారిలో బలంగా కనిపిస్తోంది. ఇది పరిమాణాత్మక మార్పు మాత్రమే కాదు, గుణాత్మక మార్పు కూడా.

### ఆశలు, అనుమానాల నడుమ..

చదువుకున్న యువత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారు గ్రామ పాలనలోకి రావడం శుభపరిణామమే. పారదర్శకత, జవాబుదారీతనం పెరిగి, ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరతాయని ఆశించవచ్చు. అయితే, వారి ప్రయాణం పూలపాన్పు కాదు. రాజకీయ ఓనమాలు తెలియని దశలో, ఎన్నో ఏళ్లుగా పాతుకుపోయిన అనుభవజ్ఞులైన నేతలను, వారి ధన, అంగ బలాన్ని తట్టుకుని నిలబడటం యువతకు పెనుసవాల్. కేవలం ఆవేశంతో కాకుండా, ఆలోచనతో, వ్యూహంతో ముందుకు సాగాలి. పెద్దల చేతిలో కీలుబొమ్మలుగా మారకుండా, తమ ఆశయాలకు, ఆత్మవిశ్వాసానికి కట్టుబడి నిలబడగలరా అన్నది కాలమే నిర్ణయించాలి.

### మార్పునకు నాంది పలుకుతారా?

గెలుపు ఓటములు సహజం. కానీ, ఈ ఎన్నికల్లో యువత చూపిస్తున్న చొరవ, వారి భాగస్వామ్యం భవిష్యత్ రాజకీయాలకు ఒక కొత్త దిశను నిర్దేశించనుంది. వారు గెలిస్తే, గ్రామ స్వరాజ్య స్థాపనకు బాటలు వేసినవారవుతారు. వారి ఆధునిక ఆలోచనలు, నూతన దృక్పథం గ్రామ రూపురేఖలను మార్చే అవకాశం ఉంది. ఒకవేళ ఓడినా, వారి పోరాటం ప్రస్తుత నాయకత్వానికి ఒక హెచ్చరికగా నిలుస్తుంది. ప్రజల సమస్యల పట్ల జవాబుదారీగా ఉండకపోతే, రేపటి తరం మిమ్మల్ని గద్దె దించుతుందని పరోక్షంగా తెలియజేస్తుంది. మొత్తంమీద, పాలమూరు పల్లెల్లో మొదలైన ఈ యువ చైతన్యం, రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి, రాజకీయాల్లో ఒక సరికొత్త, ఆరోగ్యకరమైన వాతావరణానికి నాంది పలుకుతుందని ఆశిద్దాం. ఈ యువశక్తి మార్పునకు సారథులుగా నిలుస్తారా లేదా అనేది వారి నిబద్ధతపైనే ఆధారపడి ఉంటుంది....

## రాకాసి కుటుంబ ఖబ్జాలు...!? ?
## [మాజీ జడ్పీ చైర్మన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి కబ్జాలు....!]

- మాజీ మంత్రి బాటలోనే శిష్యుడు అన్నట్టుగా ఉంది యవ్వారం....!
- మాదిగల భూమిని కబ్జా చేసి ఇంత దౌర్జన్యమా అని వాపోతున్న బాధితులు...!
- బెదిరింపులకు దిగటంతో 2024లోనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు...!
- జెడ్పీ చైర్మన్ గా కబ్జాలు, మాజీ జెడ్పీ చైర్మన్ గా బెదిరింపులు...!
- తేనె పూసిన కత్తిలా సుతిమెత్తగా మాటలు అంటున్న బాధితులు...!
- మాకు న్యాయం చెయ్యండని నలుగురు కలెక్టర్ల చుట్టూ ప్రదక్షిణలు....!?
- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాలతో సర్వే కు అడుగులు...!
- రాష్ట్ర ఎస్సీ కమిషన్ నోటీసులతో పోలీస్ పాగాలో సర్వే...!
- ఎకరా పన్నెండు గుంటల్లో కబ్జా ఉన్నారని తేల్చిన సర్వే రిపోర్ట్...!



**వనపర్తి జిల్లా వెలుతురు డిసెంబర్ 14, 2025:**

వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా లలో బిఆర్ఎస్ హయాంలో ఖబ్జాల పరంపర కొనసాగిన ఘటనలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న వైనం చూస్తుంటే ఔరా అనిపిస్తుంది. మాజీ మంత్రి అండతో ఆయన బాటలో మేమేం తక్కువ అన్న చందంగా ఆయన శిష్యుడు సైతం కబ్జాలు చేయటం అది కూడా... కడు దీన స్థితిలో ఉన్న మాదిగల భూమిని కబ్జా చేయటం అధికార పలుకుబడితో మంత్రిని అడ్డం పెట్టుకొని చేశాడా లేదా అతనికి కిచ్చినవి రికవరీ చేసుకునేందుకు ప్రజల ఆస్తులు కబ్జా చేశాడా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇదిలా ఉంటే ఇదేదో ప్రభుత్వం ఇచ్చిన భూమో లేదా ప్రభుత్వం భూమో కాదు స్వంతంగా కాయా కష్టం చేసి మాదిగ కులానికి చెందిన గంధం బాలమ్మ భర్త గంధం చిన్నయ్య 1971లో ఇతరులతో కొని ఆనాడే ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని వారసత్వంగా అనుభవిస్తున్న స్వంత పట్టభూమి. మరి వీరు ఏదైనా లోక్ నద్ రెడ్డి కి అమ్మారా..? అంటే వీరు ఎక్కడ కూడా రాకాసి లోక్ నద్ రెడ్డి కి గాని వారి కుటుంబ సభ్యులకు గానీ అమ్మలేదు. కేవలం పక్క గెట్టున ఉండి ఇంతపని కానించిన వైనం చూస్తే ఇలా కూడానా అని ముక్కున వేలు వేసుకోవాల్సిందే అని బాధితులు వాపోవటం హర్షణీయం. ఇక ఆనాడు బి ఆర్ ఎస్ అధికార పార్టీ పలుకుబడితో అప్పటి మంత్రిని మించిన అక్రమం అనవచ్చు. పాపం ఆ మంత్రి కేమి తెలుసు మనోడి కబ్జా లీలలు అనాలా ...? లేదా దొందూ దొందే అనాలా...! అర్థం కాని విషయం. ఎందుకంటే అతన్ని కూడా రాకాసి లోక్ నాథ్ రెడ్డి అడ్డంగా వదిలేసి అతని లైన్ ఎంచుకున్నాడుగా మరి. ఇక ఇదిలా ఉంటే గంధం కుటుంబానికి రాకాసి కుటుంబం గండంగా మారిందని వారు చెబుతున్న తీరు వారి ఏడుపు వర్ణనాతీతం. మరి ఇటువంటి ఖబ్జాల వీరులను బీజేపీ పార్టీ రెడ్ కార్పెట్ వేసి వెల్కమ్ పలికిన తీరుపై సైతం బాధితులు వాపోవటం విశేషం. వాస్తవానికి వనపర్తి శివారులో సర్వే నంబర్ 593 లో రాకాసి శ్రీనివాస్ రెడ్డికి 0.09 గుంటలు, రాకాసి రాధ రెడ్డికి 0.13 గుంటలు, రాకాసి రఘు రామ్ రెడ్డికి 0.24 గంటలు మొత్తం 1.06 గంటల భూమి అలాగే సర్వే నంబర్ 595 లో రాకాసి నారాయణ రెడ్డికి 1.18 గుంటలు, రాకాసి రాధ రెడ్డి కి 1.10 గుంటలు, రాకాసి రఘు రామ్ రెడ్డికి 1.01 గుంటలు మొత్తం 3.29 గుంటలు కలదు. అయితే సర్వ్ నంబర్ 593లో 1.25 గుంటలు సర్వే నంబర్ 595లో 4.23 గుంటలు వీరి అధీనంలో ఉందని దీనికి గాను 593లో 0.19 గుంటలు అలాగే 595లో 0.33 గుంటలు మొత్తం 1.12 గుంటలు అదనంగా కబ్జాలో ఉన్నదని స్వయంగా పోలీసుల ఆధ్వర్యంలో చేసిన సర్వే రిపోర్ట్ బట్టబయలు చేసింది అదే అంశాన్ని పోలీసులు సైతం రాకాసి కుటుంబంపై పెట్టిన కేసు ఛార్జ్ షీట్ లో ఇదే విషయం క్లియర్ గా సువర్ణ అక్షరాలతో లిఖించారు అనవచ్చు. మరి ఇంతక్లియర్ గా ఉన్నప్పటికీ ఎందుకు ఇంత దౌర్జన్యం అంటే ఏ అధికారి దగ్గర సమాధానం లేదు అంటున్నారు. మరి ఈ అంశం పై బీజేపీ పార్టీ సైతం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలని బాధితుల మొర. ఇట్టి అంశంలో లోక్ నాద్ రెడ్డి త్వరగా తేల్చుకోవాలని లేని పక్షంలో మాదిగ కులానికి చెందిన నా కుటుంబం పై ఇటువంటి దౌర్జన్యం చేసిన రాకాసి కుటుంబంపై హైదరాబాద్ నడిబొడ్డున గల బీజేపీ పార్టీ కార్యాలయం ఎదుట దీక్షకు దిగుతానని బాధితుడు గంధం కృష్ణయ్య వాపోయారు.



స్వగ్రామం వలిగొండ లో ఓటు హక్కు వినియోగించుకున్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ వెలుతురు డిసెంబర్ 14:**

## రెండవ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ మరియు వార్డు మెంబర్లుగా గెలుపొందిన బీసీలకు అభినందనలు.

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు డిసెంబర్ 14:** ఆదివారం రోజున జరిగిన రెండవ విడత సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన బిసి సర్పంచి మరియు వార్డు మెంబర్లకు బీసీ జేఏసీ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం రోజున సర్పంచ్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున జనరల్ స్థానాల్లో కూడా బీసీలు సర్పంచ్ లుగా గెలుపొందడం బీసీల రాజ్యాధికారానికి పునాదిలాంటిది అని లింగంగౌడ్ అన్నారు. ఇదే ఐక్యతను బీసీలు చాటి ఎంపీటీసీ,జడ్పిటిసి మరియు ఎమ్మెల్యే ఎంపీ స్థానాలు కూడా గెలవాలన్నారు.

## జనం మెచ్చిన నాయకుడు అందరినీ కలుపుకు పోవటం తన ప్రత్యేకత...

**- నిరాడంబరుడు నిజమైన ప్రజల మనిషి....**
**- ఎందరో నాయకులకు తనదైన శైలిని రుచి చూపిన మనిషి...**
**- మాట కోసం పాటు పడటం తనదైన నిబద్ధత...**
**- వనపర్తి ప్రాంతంలో పెబ్బేరు ప్రజలకు అత్యంత సన్నిహితుడు**
**- రంగాపురం ప్రజలకు ఇంటి మనిషి అతనే బయన్నగారి రామచంద్ర రెడ్డి...!**



**రంగాపురం వెలుతురు డిసెంబర్ 14, 2025:** ఇరవై ఏళ్ళ తన రాజకీయ జీవితంలో ఎన్నో పదవులు అధిరోహించేందుకు అవకాశం వచ్చినప్పటికీ సున్నితంగా తిరస్కరించాడే తప్ప ఏనాడు ఆశించలేదు. మొట్ట మొదటి సారిగా తన భార్య సుధారాణి ద్వారా ప్రత్యక్ష ఎన్నికల్లోకి అడుగుపెట్టడం కొంత ఆశ్చర్యానికి గురిచేసింది. ఇక రాజకీయ దురుందరుడుగా మాజీ మంత్రులకు, ఎమ్మెల్యే లకు వారి గెలుపులో రామచంద్రా రెడ్డి పాత్ర అనేక మార్లు ఉందనేది అక్షర సత్యం. ఇదిలా ఉంటే ఏ నాయకుడి దగ్గరైన తను ఆశించింది మాత్రం రంగాపురం గ్రామ అభివృద్ధి మాత్రమే. కావున రామచంద్రా రెడ్డి పాత్ర ప్రజాసేవ కు అంకితమైన పాత్ర అనటానికి ఇలా అనేక ఉదాహరణలు ఉన్నాయి. గ్రామ అభివృద్ధి అంటే యువత అభివృద్ధి అని, యువత అభివృద్ధి అంటే వారిని విద్యాపరంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ఉన్నతమైన స్థాయిలో ఉంచటం అనే విధంగా అనేకమంది యువకులను వారి వారి స్థాయిలో ఉంచటం తన ప్రత్యేకత. కావున ప్రజా నాయకుడు గా తాను మొదలు పెట్టిన ఈ రాజకీయ అరంగేట్రం అంచెలంచెల ఎదుగుదలలో ఎందరో యువకులకు, నాయకులకు ఆదర్శం కావాలని కోరుతున్న ప్రజలకు ప్రజలు నాయకుడిగా ఉండబోతున్నారు.


## ఐలన్న సహకారంతో సైదాపురం గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెడతాము

**- సైదాపురం ఉప సర్పంచ్ దుంబాల వెంకట్ రెడ్డి**



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 14 ( వెలుతురు )** ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో సైదాపురం గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెడతామని సైదాపురం ఉప సర్పంచ్ గా ఎన్నికైన సీనియర్ నాయకులు దుంబాల వెంకట్ రెడ్డి అన్నారు. సైదాపురం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని అన్నారు. గ్రామ ప్రజలు తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు . గ్రామ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని అన్నారు. ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. ఉప సర్పంచ్ గా తాను సర్పంచ్ , వార్డు మెంబర్ల ను అందర్నీ కలుపుకొని అందరం సమన్వయంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు గ్రామంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున కొనసాగేలా నిరంతరం కృషి చేస్తామని అన్నారు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు గ్రామంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది అభివృద్ధిలో అగ్రభాగంలో నిలుపుతామని అన్నారు ప్రజలకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు.

## మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన బిఆర్ఎస్ అభ్యర్థి గుండెపోటుతో మృతి.



**మునుగోడు వెలుతురు డిసెంబర్ 14:** మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన బిఆర్ఎస్ అభ్యర్థి గుండెపోటుతో మృతి. మునుగోడు మండలం, కిష్టాపురం గ్రామానికి చెందిన చెన్నగోని కాటంరాజు ప్రత్యర్థి చేతిలో ఓటమి. ఓటమినీ తట్టుకోలేక మనస్థాపానికి గురైన కాటం రాజు

# భద్రత, బాధ్యత, ప్రజా విశ్వాసం- కొత్త చట్టం ఎలాంటి హామీ ఇవ్వాలి



**డాక్టర్ రతన్ కుమార్ సిన్హా**

భారత అణు కార్యక్రమంలో ప్రజా విశ్వాసం ఎల్లప్పుడూ కీలకమైన అంశంగా ఉంది. సుస్థిరమైన, సమానమైన, ఇంధన భద్రత కలిగిన వృద్ధిని సాధించాలనే దేశ ఆకాంక్షను స్వీకరించి, అత్యంత సురక్షితమైన, ప్రశ్నించడానికి వీలులేనంత బాధ్యతాయుతంగా ఉంటూ పారదర్శకమైన సమాచార విధానాన్ని అణు విద్యుత్ రంగం స్వీకరించాలి. భద్రత, బాధ్యత, ప్రజా విశ్వాసం అనేవి అమూర్త ఆదర్శాలు కావు. ఇవి భారత దేశ అణు వ్యవస్థ ఆచరణాత్మక పునాదులు.

అణు విద్యుత్ కోసం కొత్త చట్టాన్ని సిద్ధం చేయాలని ఆలోచిస్తున్న తరుణంలో.. కొన్ని ప్రశ్నలు వేసుకోవడం చాలా ముఖ్యం: ఈ కొత్త చట్టం ఎలాంటి హామీ ఇస్తుంది? నా అభిప్రాయం ప్రకారం.. మూలాలను బలోపేతం చేయడంలో భద్రతను, సాధికారతను అందించడంతో పాటు.. సరళీకరణ, రక్షణ చర్యలకు ఈ చట్టం హామీ ఇస్తుంది. అలాగే.. ప్రజా విశ్వాసం పట్ల ఎలాంటి రాజీ లేని ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది.

భద్రత- కచ్చితత్వం అనే సంస్కృతిని సంస్థాగతం చేయడం అణు సాంకేతికతలో భద్రతాంశం కేవలం ప్రతిపాదనకు మాత్రమే పరిమితం కాకూడదు. దానికి కచ్చితంగా పాటించాలి. దేశంలో మొదటి సారి ట్రోంబేలో ఏర్పాటు చేసిన పరిశోధనా రియాక్టర్ల దగ్గరి నుంచి.. దేశీయంగా అభివృద్ధి చేసిన 700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే అధిక పీడనంతో కూడిన భారజల రియాక్టర్లు, అధునాతమైన తర్వాతి తరం రియాక్టర్ల వరకు తయారు చేసిన నమూనాలన్నింటికీ.. బహుళ అంచెల భద్రత, ప్రమాద నియంత్రణ వ్యవస్థలే మార్గనిర్దేశం చేశాయి.

అధునాతన భారజల రియాక్టర్ (ఏడబ్ల్యూహెచ్ఆర్)లను తయారు చేసినప్పుడు.. థోరియాన్ని వినియోగించుకోవడం మాత్రమే మన లక్ష్యం కాదు. ఆపరేటర్ ప్రమేయం అవసరం లేకుండానే రియాక్టర్ సురక్షితంగా ఉంటుందని తెలియజెప్పడం. ఇది 'వాక్-అవే సేఫ్' నమూనా. వాస్తవానికి.. అణు విద్యుత్ విస్తరణలో భద్రత అత్యంత కీలకమైన అంశం.

భద్రతా చర్యలు కొనసాగుతాయనే హామీని కొత్త చట్టం అందించాలి. ఇది అత్యున్నత భద్రతా ప్రమాణాలను, నియంత్రణ సంస్థల స్వతంత్రతను, వాటి అధికారాన్ని, జవాబుదారీ తనాన్ని బలోపేతం చేయడంలో భారత్ కనబరుస్తున్న నిబద్ధతను తెలియజేయాలి. అవసరాన్ని బట్టి సాంకేతిక పురోగతులను, పారదర్శకమైన భద్రతా సమీక్షలను ప్రోత్సహించాలి. అలాగే కార్యాచరణ ప్రదర్శన కోసం సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడాన్ని కూడా ప్రోత్సహించాలి ప్రతి రంగంలోనూ, మరీ ముఖ్యంగా అణురంగంలో భద్రత అనేది స్థిరంగా ఉండే లక్ష్యం కాదు. దీనిని నిరంతరం మెరుగుపరుచుకోవాల్సిన సంస్కృతిగా మార్చుకోవాలి. ప్రధానంగా అణు రంగంలో సంస్థాగత నియమావళితో ఈ సంస్కృతిని బలోపేతం చేయాలి.

బాధ్యత %-% స్పష్టతతో కూడిన పరిహారానికి హామీ

ప్రజలకు భద్రత, సరఫరాదారులకు హామీ, నిర్వాహకులకు విశ్వాసం అనే మూడు ముఖ్యమైన ప్రయోజనాలను సమతౌల్యం చేసే మార్గదర్శక విధానంగా పౌర అణు నష్ట పరిహార చట్టం (సీఎల్ఎన్‌డీ చట్టం) నిలుస్తోంది. పొరపాటుకు బాధ్యత వహించే సూత్రాన్ని ఇది ఏర్పాటు చేసింది. అలాగే.. నిర్వాహకుడి బాధ్యత సైతం స్పష్టంగా, వ్యవస్థీకృతంగా ఉండేలా చేస్తోంది.

ఇంధన, పారిశ్రామిక రంగాల్లో వస్తున్న మార్పులు.. సంబంధిత సంస్థల బాధ్యత మరింత స్పష్టంగా ఉండాల్సిన అవసరాన్ని తప్పనిసరి చేస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న ఏ రంగంలోనైనా ఇలాంటి మార్పులు సహజం. ఇవి సాంకేతిక పురోగతులు, సామాజిక అంచనాలకు తగినట్టుగా పాలనా విధానాలు ఉండేలా చూస్తాయి.

న్యాయబద్ధంగా, స్పష్టంగా, ఎలాంటి అసందిగ్ధానికి తావు లేకుండా పాలనా విధానాలు ఉండేలా కొత్త చట్టం హామీ ఇవ్వాలి. అదే సమయంలో జవాబుదారీతనానికి భరోసా ఇవ్వాలి. ఇది దేశంలో అణు విస్తరణ పరిధికి, స్థాయికి అనుగుణంగా పరిహారాన్ని నిర్దేశించేలా విధానాలు ఉండాలి. అభివృద్ధితో కలిసి భద్రత, బాధ్యత కొనసాగాలనే హామీని ఈ ఆధునిక బాధ్యాయుత విధానం పునరుద్ఘాటించాలి.

ప్రజా విశ్వాసం - ప్రగతికి మూలాధారం

ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ భద్రతా ప్రమాణాలను అణు రంగం పాటిస్తున్నప్పటికీ.. అణు విద్యుత్ విషయంలో ప్రజల వైఖరి మాత్రం శాస్త్రీయపరమైన అంశాల ఆధారంగా కాకుండా.. వారి అవగాహన మేరకు రూపుదిద్దుకుంది. కొన్నేళ్ల క్రితం నేను సహ రచయితగా వ్యవహరించిన 'ది అన్‌రీజన్డ్ ఫియర్ ఆఫ్ రేడియేషన్' పుస్తకం ఇలాంటి అపోహలను తొలగించే ప్రయత్నం చేసింది. మన దైనందిన జీవితాల్లో అనునిత్యం, నమ్మకంగా ఉపయోగించే ఆధునిక సాంకేతికతతో పోలిస్తే నియంత్రిత విధానంలో వెలువడే రేడియేషన్ చాలా సురక్షితం అని ఈ పుస్తకం వివరిస్తుంది.

పారదర్శకత, సమాచార ప్రసారం ద్వారానే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ఉదాహరణకు అణుశాస్త్రం రేడియోథెరపీ ద్వారా ప్రజల ప్రాణాలను రక్షిస్తుందని, జన్యుమార్పిడి ద్వారా పంటలను మెరుగుపరుస్తుందని, రేడియేషన్ శుద్ధి ద్వారా సురక్షితమైన నీటిని అందించవచ్చని తెలియజేస్తే అణుశక్తి వినియోగాన్ని ప్రజలు విశ్వసించడం ప్రారంభిస్తారు.

డీఏఈలో నేను పని చేసిన సమయంలో, ప్రజలకు ఈ దిశగా సమాచారాన్ని చేరవేయడానికి కొత్త ప్రచార వ్యూహాలను అనుసరించాం. 2015 గణతంత్ర దినోత్సవ కవాతులో అణు ఇంధన శకటాన్ని ప్రదర్శించాం. అలాగే ప్రసార, సామాజిక మాధ్యమాల్లో ప్రచారాన్ని ప్రారంభించాం. ఈ చర్యలు అలంకారప్రాయమైనవి కాదు.. శాస్త్రానికి, సమాజానికి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ఉద్దేశించినవి.

ప్రజలతో బహిరంగ చర్చలకు కొత్త చట్టం అవకాశం కల్పిస్తే.. సమాజంతో శాస్త్రానికున్న అనుబంధాన్ని పునర్నిర్మించవచ్చు. ఇలా చేయడం ద్వారా దేశ సేవలో అణుశక్తి అనే మన ఆశయం నెరవేరుతుంది.

ప్రజలకు సమాచారాన్ని తప్పనిసరిగా అందించడం, అవగాహన కార్యక్రమాలను ప్రోత్సహించే ఏకీకృత వ్యవస్థగా, పౌరులతో చర్చలను శాశ్వత సంస్థాగత కార్యక్రమంగా మారుతుందనే సందేశాన్ని కొత్త చట్టం అందించాలి.

కొత్త చట్టం ఎలాంటి హామీని ఇవ్వాలి?

సామర్థ్య నిర్మాణంలో ప్రధాన సమస్యలను మొదటి అణు ఇంధన చట్టం -1962 పరిష్కరిస్తే.. కొత్తగా రూపొందించే చట్టం విస్తృత స్థాయిలో సేవలను అందించేలా తగిన విశ్వాసాన్నివ్వాలి. సంక్లిష్టమైన సాంకేతికతల్లో ప్రావీణ్యం సాధించిన, బాధ్యతాయుతమైన ప్రవర్తన ద్వారా అంతర్జాతీయ గౌరవాన్ని సాధించిన దేశానికున్న పరిపక్వతను ప్రదర్శించాలి. సమాజం, శాస్త్రం మధ్య పరస్పర నమ్మకానికి ఈ కొత్త చట్టం ఎలాంటి హామీలను ఇవ్వాలి:

భద్రతకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలి
పరిహారం న్యాయంగా, పారదర్శకంగా ఉండాలి
ప్రజావిశ్వాసమే కేంద్రంగా ప్రతి నిర్ణయమూ ఉండాలి.

ఈ హామీలన్నీ చట్టంలో మాత్రమే కాకుండా.. సంస్థాగత ఆచరణలో ఉన్నప్పుడు మాత్రమే.. భారత అణు భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుంది.

వికసిత్ భారత్ లక్ష్యసాధనకు మార్గం

పరివర్తనాత్మక దశలోకి భారత అణు కార్యక్రమం ప్రవేశిస్తోంది. పెద్ద విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను అధిగమించి.. చిన్న మాడ్యులర్ రియాక్టర్లు, అధునాతన థోరియం వ్యవస్థలు అణు విద్యుత్ వినియోగాన్ని పెంపొందిస్తాయి. సాంకేతికతలను వేగంగా అమలు చేయడానికి హామీ ఇచ్చే కార్యాచరణ విధానానికి కొత్త చట్టం హామీ ఇవ్వాలి. అదే సమయంలో దేశీయంగా పరిశోధనాభివృద్ధిని, తయారీని ప్రోత్సహించాలి. నియంత్రణ వ్యవస్థలు, నిర్వాహకులు, పరిశ్రమల మధ్య ఎలాంటి అవరోధాలు లేని సమన్వయాన్ని, భవిష్యత్తు ఆవిష్కరణలను వినియోగించుకొనే వెసులుబాటును కల్పించాలి.

మొత్తం మీద, అణు పునరుజ్జీవనానికి తోడ్పడే వ్యవస్థను ఈ కొత్తం చట్టం రూపొందించాలి. అది 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించే మార్గంలో దేశ వాతావరణ లక్ష్యాలకు అనుగుణంగా, స్వచ్ఛ ఇంధనంలో అగ్రగామిగా నిలవాలనే ధ్యేయానికి అనుగుణంగా ఉండాలి.

**(రచయిత అణు ఇంధన విభాగం మాజీ సెక్రటరీ, అణు ఇంధన కమిషన్ మాజీ ఛైర్మన్)**

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటన





**గుండాల,డిసెంబర్, 14(వెలుతురు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో మూడో విడత పంచాయతీ ఎన్నికల సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం రోజున జిల్లా నాయకులతో కలిసి పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ మరియు వార్డు మెంబర్లను గెలిపించుకోవాలని సుడిగాలి పర్యటన నిర్వహించారు. ప్రచారం ముగింపు దశకు చేరుతున్న వేళ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఆయన చేసిన ఈ పర్యటనకు గ్రామాల్లో విశేష స్పందన లభించింది. గుండాల మండలంలోని బండ కొత్తపల్లి, వస్తాకొండుర్, తురకల షాపురం, పెద్దపడిశాల, వంగాల, గుండాల, నూనె గూడెం, గంగాపురం గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమం లో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న విస్తృత సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన ఆయన, ప్రతి గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై హామీలు ఇచ్చారు. "గత ప్రభుత్వంలా మాటల ప్రభుత్వం కాదు%ॐ% మా ప్రభుత్వం చేతల ప్రభుత్వం. ఇప్పటికే ఆరు హామీలను పక్కాగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే" అని ఐలయ్య స్పష్టం చేశారు. గ్రామీణాభివృద్ధి మరింత వేగం పట్టాలంటే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ బలపడాలని, అందుకోసం కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందం సంజీవరెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరి గౌడ్, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, గుండాల మండలం మాజీ ఎంపీపీ జ్ఞాపక కృష్ణారెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- కాంగ్రెస్ బలపరిచిన రంగాపురం సర్పంచ్ అభ్యర్థి సుధారాణి**




**పెబ్బేరు డిసెంబరు 14 (వెలుతురు):** బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపిస్తే రంగాపురం గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపుతానని కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుధారాణి ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం గ్రామంలో వార్డు అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తాను గ్రామ సర్పంచ్ గా గెలిస్తే ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామంలోని ప్రధాన సమస్యలపై గ్రామ పెద్దల సలహాలు, సూచనలు పాటిస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు ప్రతీ వార్డులో హైమాస్ట్ లైట్లు, నీటి సరఫరాలో ఇబ్బంది తలెత్తకుండా చూస్తానన్నారు. నిత్యం గ్రామంలో ప్రజల మధ్య తిరుగుతూ సాధ్యమైనంత వరకు తన వంతుగా రంగాపురం గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

# ప్రజాసేవకే నా జీవితం అంకితం

**- సీనియర్ నాయకులు, పెద్ద కందుకూరు వార్డు సభ్యులు గుండ్లపల్లి కృష్ణస్వామి గౌడ్**

**- గుండ్లపల్లి కృష్ణ స్వామి గౌడ్ కు ఘనంగా ఆత్మీయ సత్కారం చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు**

**యాదగిరిగుట్ట , డిసెంబర్ 14 ( వెలుతురు )**



పెద్ద కందుకూరు ప్రజలు గ్రామంలోని ఆరో వార్డు ప్రజలకే తన జీవితం అంకితం అని వరుసగా నాలుగుసార్లు వార్డు సభ్యుడుగా ఎన్నికైన ఆరవ వార్డు సభ్యులు గుండ్లపల్లి కృష్ణస్వామి గౌడ్ అన్నారు. యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో ఆరో వార్డు మెంబర్ గా ఘన విజయం సాధించిన గుండ్లపల్లి కృష్ణస్వామి గౌడ్ కు ఆరవ వార్డు ప్రజలు గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా నాలుగుసార్లు గ్రామ ప్రజలు తనను వార్డు మెంబర్గా భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు. ప్రజలకు ఎప్పుడు ఏ ఇబ్బంది వచ్చినా, ఏ కష్టం వచ్చినా తాను అందుబాటులో ఉండి వాటిని పరిష్కరిస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక వసతుల ఏర్పాటుకు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు కొనసాగిస్తానని అన్నారు. అనంతరం నూతన గ్రామ సర్పంచ్ గుండ్లపల్లి మంగమ్మ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గుండ్లపల్లి కృష్ణస్వామి వరుసగా నాలుగుసార్లు విజయం సాధించారని అన్నారు . ఆయన ప్రతిసారి ప్రజల ఆదరణతో ముమ్మందుకు కొనసాగుతున్నారని అన్నారు. వరుసగా నాలుగవసారి వార్డు మెంబర్గా విజయం సాధించడం అద్భుతమని అన్నారు గుండ్లపల్లి కృష్ణ స్వామికి ఎల్లప్పుడూ ప్రజల ఆదరణ బాగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా గుండ్లపల్లి కృష్ణస్వామిని సర్పంచ్ వార్డు మెంబర్లు పలువురు ఘనంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరం సర్పంచ్ నూతన వార్డు మెంబర్లను గుండ్లపల్లి కృష్ణ స్వామి గౌడ్ పూలమాలలు శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాటం శ్రీకాంత్ యాదవ్, సర్పంచ్ గుండ్లపల్లి మంగమ్మ వెంకటేష్ గౌడ్, ఉపసర్పంచ్ సీసా రమేష్ గౌడ్, వార్డు మెంబర్లు కేతావత్ ఉపేందర్ నాయక్, బూడిద లాల్ పాషా గౌడ్, గుండ్లపల్లి బాలమణి , బి.ఆర్.ఎస్ పార్టీ యాదగిరిగుట్ట మండల ఉపాధ్యక్షులు సీసా నరసింహులు గౌడ్, కార్యక్రమ నిర్వాహకులు, యువ నాయకులు గుండ్లపల్లి మణికంఠ గౌడ్ , స్థానిక నాయకులు తాడూరి కర్ణాకర్ రెడ్డి, ఎస్కే షమ్మీ, గుండ్లపల్లి వెంకటేష్, జాగిల్లాపురం రవి, రాంపల్లి మహేష్, గడ్డమీది జయమ్మ , జి లలిత, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## మర్రి నర్సింహా రావు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న వేం రాంచంద్రారెడ్డి, చిలువేరు సమ్మి గౌడ్







**కేసముద్రం వెలుతురు డిసెంబర్ 14:**
కేసముద్రం మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన కేసముద్రం మండల మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ రావు సోదరులు (చిన్న తమ్ముడు) సీనియర్ సివిల్ కాంట్రాక్టర్ మర్రి నర్సింహా రావు అనారోగ్యంతో పరమపదించగా ఆదివారం రోజున ఖర్మలలో భాగంగా తలపెట్టిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి చిత్రపటానికి నివాళి అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపి నర్సింహా రావు కటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు వేం రాంచంద్రారెడ్డి, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బండి సంపత్ కుమార్, భూమటి పురుషోత్తం, మల్లన్న పాల్గొన్నారు..

## ఐదో వార్డ్ లక్ష్యంగా పనిచేస్తా

**- ఐదవ వార్డ్ అభ్యర్థి వర్ధం మాధవి నాగార్జున**



**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 14 (వెలుతురు):**
సర్వేల్ గ్రామ అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లడమే తమ లక్ష్యమని గ్రామపంచాయతీ పరిధిలోని ఐదవ వార్డ్ బరిలో నిలబడిన బిఆర్ఎస్ అభ్యర్థి వర్ధం మాధవి నాగార్జున అన్నారు. మా గుర్తు గ్యాస్ సిలిండర్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓట్లు హక్కు చాలా ముఖ్యమని తెలిపారు. అభివృద్ధి చేసే నాయకులని మరియు నిజాయితీ గల వ్యక్తులను ఎన్నుకోవాలని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలు గా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవ చేస్తున్నామని అన్నారు. ఐదువ వార్డులో చాలా సమస్యలు ఉన్నాయని మాకు ఒక్క అవకాశం ఇచ్చిన ఎడల అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. గ్రామ సమస్యలు తెలిసినవారికి ఓటు వేసి గెలిపించుకుంటే ఊరు వాడ అన్ని చక్కగా అభివృద్ధి జరుగుతాయని తెలిపారు. ఏమి తెలియని అనామకులకు ఓటు వేసి అభివృద్ధిని దూరం చేసుకోవద్దని కోరారు. వార్డులోని, ప్రజలందరూ మాకు సపోర్టుగా నిలిచారని తెలియజేశారు. అభివృద్ధి జరగాలంటే గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకుందామని వార్డు ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమంలో, ఐదో వార్డ్ ప్రజలందరూ పాల్గొన్నారు.



## కొరటికల్ గ్రామ ఉపసర్పంచ్ గా మందుల అంజయ్య

**మునుగోడు డిసెంబర్ 14. వెలుతురు:**
కొరటికల్ గ్రామ ప్రజలు నన్ను గ్రామ ఉపసర్పంచ్ గా వెన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు నాకు సహకరించిన లీడర్లకు కార్యకర్తలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

## మారేపల్లి గ్రామ సర్పంచ్ గా 1152 ఓట్ల భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించిన వడ్డగోని సరస్వతి లక్ష్మయ్య గౌడ్



**అనుముల వెలుతురు డిసెంబర్ 14:**
నల్లగొండ జిల్లా అనుముల మండలం మారేపల్లి గ్రామం సర్పంచ్ ఎలక్షన్లో 1152 ఓట్ల భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించిన మా చిన్నమ్మ బాబాయ్ వడ్డగోని సరస్వతి లక్ష్మయ్య గౌడ్ గార్లకు అభినందనలతో మీ అజయ్ గౌడ్ వడ్డగోని

## ఆరుట్ల గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ ఎన్నికల బహిరంగసభ

**- ఆరుట్ల గ్రామ సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి సపవట్ లలిత పాండు నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి**
**- ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సిపిఎం పార్టీ**
**- సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**



ఆరుట్ల గ్రామంలో సిపిఎం పార్టీ బహిరంగ సభలో ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



ఆరుట్ల గ్రామంలో ప్రచారం చేస్తున్న సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి సపవట్ లలిత పాండు నాయక్

**మంచాల వెలుతురు డిసెంబర్ 14:**
మంచాల మండలం సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఆరుట్ల గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభనిర్వహించారు ఈ బహిరంగసభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య హాజరయ్యారు ఈసందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యుడు పుల్లగళ్ల గోపాల్ మాట్లాడుతూ ఆరుట్ల గ్రామం భూముల సెటిల్ మెంట్లకు అడ్డగా మారి యాభై వేలకు లక్షకు సెటిల్ మెంట్ చేసుకొని సమస్యలు పరిష్కారం చేస్తున్నారన్నారు గ్రామం గత 15 సంవత్సరాల నుండి భూ కబ్జాలకు గురవుతుంది ప్రజాసమస్యలు పట్టించుకునే నాథుడేలేరు అన్నారు బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ అన్ని ఒకగూటి పక్షులే అని అన్నారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులు గెలుపొంది గ్రామపంచాయతీలో అడుగు పెడితే మన ఆటలు సాగవు అని బిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయన్నారు ఎవ్వరు ఎన్ని కుట్రలు చేసినా సిపిఎం పార్టీని ఎవరు ఏమి చేయలేరు అని అన్నారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాలయాదయ్య మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ ఆరుట్ల మంచాల మండలంలో ప్రభుత్వంతో సిపిఎం పార్టీ పోరాటం చేసి వందలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీది అన్నారు పేద ప్రజలకు ఇంటి స్థలాలు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీదే అన్నారు ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి కేసులపాలై జైలుకు వెళ్లిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ నాయకులే కాని ఎప్పుడు పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ గాని బిజెపి పార్టీ గానీ బిఆర్ఎస్ పార్టీ గాని పోరాటం చేసి జైలుకెళ్లిన దాఖలాలు లేవన్నారు అధికారం ఉన్న లేకపోయినా ప్రజల పక్షాన పోరాటం చేసే ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు ఆరుట్ల గ్రామంలో కొంతమంది నాయకులు సిపిఎం పార్టీ నాయకులను గ్రామ పంచాయతీ మెట్లు ఎక్కనియం అని అంటున్నారు వాళ్ళ అయ్య జాగీరా అన్నారు ఆరుట్ల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది కమ్యూనిస్టు పార్టీ ఆరుట్ల గ్రామానికి గ్రంథాలయం ఎస్సీ హాస్టల్ ప్రభుత్వ వైద్యశాల హైస్కూల్ వివిధ గ్రామాలకు రోడ్లు వేసి అభివృద్ధి చేసింది కమ్యూనిస్టు పార్టీ అన్నారు పేద ప్రజలకు ప్రభుత్వంతో పోరాటం చేసి కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజలకు అండగా ఉండి ప్రభుత్వంపై పోరాటం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది అన్నారు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి సపవట్ లలిత పాండు నాయక్ ను గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులను గెలిపిస్తే ఆరుట్ల గ్రామం మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లానాయకుడు శ్రీనివాస్ రెడ్డి మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ యూసుఫ్ అలీ న్యాయవాది మంకు మురళి మండల కమిటీ సభ్యుడు మార బుగ్గరాములు పుల్లగళ్ల గోపాల్ గ్రామకార్యదర్శి కొండిగారి బుచ్చయ్య బద్దు విజయ్ కుమార్ జోగు శేఖర్ ఆనపాటి గణేష్ మద్దెల కృష్ణ గౌడ్ వార్డు అభ్యర్థులు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నా రు

## మీ ఆడబిడ్డని వస్తున్న ఆశీర్వదించండి..

**- బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నలపరాజు పద్మ స్వామి**





**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 14 (వెలుతురు):**
బ్యాట్ గుర్తుపై గ్రామ ప్రజలు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి నన్ను ఆశీర్వదిస్తే సర్వేల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నలపరాజు పద్మ స్వామి అన్నారు. ఆదివారం సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించిన నలపరాజు పద్మ స్వామి, ఈ సందర్భంగా మాట్లాడుతూ. గ్రామంలో అభివృద్ధి జరగాలంటే మార్పు కావాలని, ఆ మార్పు ప్రజలు తలుచుకుంటే అవుతుందని చెప్పారు. గ్రామంలో అసంపూర్తిగ ఉన్న సిసి. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేస్తానని తెలిపారు. ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ సమస్యలను తీర్చేందుకు అధికారులతో సమన్వయం చేసుకొని గ్రామాన్ని మరింత అభివృద్ధి వైపు నడిపించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గ్రామ ఓటర్లు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. గ్రామంలో సమస్యలన్నీ తెలుసునని ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించినట్లయితే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది చూపిస్తానన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా పరిష్కారం చేస్తానన్నారు. నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. అలాగే గ్రామంలోని నిరుద్యోగ యువతకు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. పంచాయతీ పాలన పారదర్శకంగా నిర్వహించి గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలబెడతానన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో వారితో పాటు పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, అధిక సంఖ్యలో వారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నరసన్న సన్నిధికి పోటెత్తిన భక్తజనం

**- వరుస సెలవులతో యాదగిరిగుట్టకు భారీగా భక్తజనం**
**- భక్తులతో కిటకిటలాడిన ఆలయ పరిసరాలు, కిక్కిరిసిపోయిన యాదగిరిగుట్ట ప్రధాన రహదారి**





**పుట్ట హనుమంత్**
**( సీనియర్ జర్నలిస్ట్ )**
**యాదగిరిగుట్ట , డిసెంబర్ 14 ( వెలుతురు )**
యాదగిరి నరసన్న సన్నిధికి భక్తజనం పోటెత్తింది. ఆలయ పరిసరాలు భక్తజనంతో కిటకిటలాడాయి యాదగిరిగుట్ట ప్రధాన రహదారి భక్తులు యాత్రికుల వాహనాలతో కిక్కిరిసిపోయింది. శని ఆదివారాలు వరుస సెలవు రోజులు కావడంతో శు క్రవారం సాయంత్రం నుండి యాదగిరిగుట్టకు భక్తులు భారీగా తరలివచ్చారు . రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాక అనేక ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో యాదగిరిగుట్టలో జాతర వాతావరణం నెలకొంది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంతో పాటు పాత గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది పాతగుట్ట పరిసర ప్రాంతాల్లో భక్తులు స్వామి వారి దర్శనం అనంతరం చెట్ల కింద పెద్ద ఎత్తున సేద తీరారు. ఆదివారం తెల్లవారుజాము నుండే ఇటు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని , పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదగిరిగుట్ట కు భారీగా చేరుకున్న భక్త జనం స్వామివారి సేవలో గడిపి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి



ఆర్జిత సేవలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ధర్మ దర్శనం క్యూలైన్లతోపాటు వీఐపీ క్యూ లైన్లలో కూడా భారీగా భక్త జనం బారులు తీరారు. వివిధ విభాగాల ద్వారా దేవస్థానానికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరింది.

## పార్టీలుకాదు ప్రజలు గెలవాలి

**- యువకులు గెలిస్తేనే ఊర్లు బాగుపడతయి**
**- సత్యగామ సర్పంచ్ అభ్యర్థి బాయిని శ్రీనివాస్**



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 14 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీలు కాకుండా ప్రజలు గెలిచినప్పుడే యువకులు సర్పంచ్ గా గెలిస్తే ఆయా ఊర్లు బాగుపడతాయని సత్యగామ సర్పంచ్ అభ్యర్థి బాయిని శ్రీనివాస్ అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ద్వారా ప్రతి ఊరికి గ్రామపంచాయతీలో ఉండే సభ్యుల సంఖ్య ఆధారంగా ప్రతి నెల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దామాషా పద్ధతిన నిధులు విడుదల చేస్తాయన్నారు. ఇట్టి నిధులను ప్రాధాన్యత క్రమంలో గ్రామంలో సరైన క్రమంలో వినియోగించడం ద్వారా మాత్రమే పల్లెటూర్లు పట్టుకొమ్మలా మారి భారతదేశం సుభిక్షంగా మారుతుందన్నారు. ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామాల్లో నాయకులు ఒకరిని ఓడించడానికి మరొకరు ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ ప్రజలు వాళ్ల వాళ్ల కుమ్ములాటను పక్కనపెట్టి ఊరుని బాగు చేసే లీడర్ ని గెలిపిస్తారని ఆశిస్తున్నాం.

## నారాయణఖేడ్ విలక్షణ రాజకీయాలకు వేదిక

**- రక్తసంబంధం కన్నా పార్టీలకే ప్రాధాన్యత రాజకీయ చైతన్యం ఎక్కువ**
**- అభివృద్ధికి ఇంకా ఆమడ దూరమే**




**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 14 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం విలక్షణ రాజకీయాలకు పెట్టింది పేరు. ఇక్కడ ప్రజలు రక్తసంబంధం కన్నా పార్టీలకే ప్రధాన ప్రాధాన్యత ఇస్తారు. రాజకీయ చైతన్యం కాస్త ఎక్కువైనప్పటికీ నియోజవర్గం ఇంకా అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉంది. 2015 కంటే ముందు కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గం కిష్టారెడ్డి ఆకస్మిక మరణంతో జరిగిన 2016 బై ఎలక్షన్ లో ఒక్కసారిగా సీన్ మారింది. రెండు పర్యాయాలు బీఆర్ఎస్ గెలుపుతో హవా కొనసాగించింది. 2023 సాధారణ ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ పార్టీ రాజకీయ చతురతతో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి,జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ కంచుకోటలో పాగా వేశారు. ఇద్దరు గెలిచినన అనంతరం నారాయణఖేడ్ నియోజకవర్గం మౌలిక సదుపాయాల, అభివృద్ధిలో విద్యారంగంలో పరుగు ప్రారంభించింది. అయితే ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపిలు తమ మద్దతుదారులను ఏమేరకు గెలిపించుకుంటారో చూడాల్సిందే.



## అభివృద్ధికి పట్టం కట్టండి

**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 14 :**
సంగారెడ్డి జిల్లా :- ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా హనుమంతరావుపేట గ్రామ అభివృద్ధి కోసం తమను ఆదరించి గెలిపించాలని హనుమంతరావు పేట సర్పంచ్ అభ్యర్థి అంబటి తులసి భాయ్ రాజు అన్నారు. ఆదివారం గ్రామంలో నారాయణఖేడ్ పద్మశాలి సంఘం నాయకులు, గ్రామ పెద్దలతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమంతరావు పేట గ్రామ అభివృద్ధికి సహకరించి ఓటర్లు తమకు ఉంగరం గుర్తుకు ఓటేసి అంబటి తులసి భాయ్ రాజును భారీ మెజార్టీతో గెలిపించాలని చెప్పారు. కార్యక్రమంలో ఆయా వార్డుల అభ్యర్థులు,గ్రామస్తులు, మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువకుడిని గెలిపించుకోండి అభివృద్ధి సాధించండి

**- పద్మశాలి సంఘం నాయకులు**

**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 14 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండల పరిధిలోని సత్యాగామ గ్రామంలో యువకుడిని గెలిపించుకుంటే సత్యగామ గ్రామ అభివృద్ధి సాధిస్తుందని గ్రామ సర్పంచ్ అభ్యర్థి బాయిని శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ పద్మశాలి సంఘం నాయకులతో సత్యగామ గ్రామంలో గ్రామస్థులతో కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎంచుకోవాలని చదువుకున్న యువకుడిజి సర్పంచిగా ఎన్నుకుంటే అన్ని రకాల అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. గత పాలకులు నిర్లక్ష్యం వల్లే గ్రామం అభివృద్ధికి దోచుకోలేదని



ప్రస్తుతం చదువుకున్న వాడిని సర్పంచ్గా గెలిపిస్తే గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా గ్రామంలో గ్రంథాలయం ఏర్పడుతూ పాటు మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, గ్రామస్తులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రిపోర్టర్ ప్రతాప్‌ను పరామర్శించిన నగేష్ షెట్కర్



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 14 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్: నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన రిపోర్టర్ ప్రతాప్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందిన విషయం తెలిసిందే. చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ప్రతాప్‌ను ఆదివారం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ షెట్కర్ ప్రత్యక్షంగా కలుసుకుని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌కు ధైర్యం చెప్పిన నగేష్ షెట్కర్, అతని కుటుంబానికి అన్ని విధాలా సహాయం అందించేందుకు తాము ముందుంటామని హామీ ఇచ్చారు. ప్రతాప్ త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండాల్ రెడ్డి,విజయ్ కుమార్, తన్నయ్య తదితరులు, జగన్నాథ్‌పూర్ గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## యువకుడిని గెలిపించుకోండి అభివృద్ధి సాధించండి

**- పద్మశాలి సంఘం నాయకులు**



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 14 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండల పరిధిలోని సత్యాగామ గ్రామంలో యువకుడిని గెలిపించుకుంటే వెంకటాపూర్ గ్రామ అభివృద్ధి సాధిస్తుందని గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గోస్కె సురేష్ అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ పద్మశాలి సంఘం నాయకులతో వెంకటాపూర్ గ్రామంలో గ్రామస్థులతో కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎంచుకోవాలని చదువుకున్న యువకుడిని సర్పంచిగా ఎన్నుకుంటే అన్ని రకాల అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. గత పాలకులు నిర్లక్ష్యం వల్లే గ్రామం అభివృద్ధికి దోచుకోలేదని ప్రస్తుతం చదువుకున్న వాడిని సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా గ్రామంలో గ్రంథాలయం ఏర్పడుతూ పాటు మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, గ్రామస్తులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 10 సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలో ఉండి

# వేల కోట్లు దోచుకున్నారు

**- అక్రమ సొమ్ము అధర్మం వైపు రాజగోపాల్ రెడ్డి ఉండడు, అతని అనుచరులు కూడా అక్రమం వైపు ఉండరు**

**- ఈ వారం రోజులు డబ్బు, మద్యం ఇచ్చే అభ్యర్థుల కన్నా ఐదు సంవత్సరాలు నిజాయితీగా పని చేసే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండి**

**- కోమటిరెడ్డి రాజ్ గొపాల్ రెడ్డి**



చౌటుప్పల్ వెలుతురు డిసెంబర్ 14:
యాదాద్రి భువనగిరి జిల్లా లోని మునుగోడు నియోజకవర్గంలో మూడో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ మండలం లోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో ఎవ్వరూ బాధపడవద్దని మా అమ్మ పేరు మీద పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి కంటి ఆపరేషన్లు చేయించామని మరికొన్ని రోజుల్లో మునుగోడు నియోజకవర్గం లో ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి మద్దతు తో నూతన కంటి ఆసుపత్రిని కట్టిస్తామని తెలిపారు... ఈ వారం రోజులు డబ్బు, మద్యం ఇచ్చే అభ్యర్థుల కన్నా ఐదు సంవత్సరాలు నిజాయితీగా పని చేసే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండని కోరారు..10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి వేల కోట్లు దోచుకున్నారని, బిఆర్ఎస్ స్థానిక నాయకులు ఉన్న చోట వారి డబ్బులు తీసుకొని కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలన్నారు... చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ బిఆర్ఎస్ అభ్యర్థి భూకబ్జా దారుడని భూకబ్జాలకు పాల్పడే వాళ్ళకి బుద్ధి చెప్పాలన్నారు...కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధర్మం వైపు ఉన్నాడని ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు ఉంటుంది కావున కాంగ్రెస్ అభ్యర్థి మస్తాన్ బాబుకి ఓటు వేయాల్సిందిగా కోరారు... నిజాయితీగా ప్రజా సేవ చేయాలని లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని



అక్రమ సొమ్ము, అధర్మం వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వుండడని,అతని అనుచరులు కూడా అక్రమం వైపు నిలబడరని అన్నారు ప్రచారం చేయడానికి తమ గ్రామాలకు వచ్చిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు ఆయా గ్రామాల ప్రజలు.






## నితిన్ నబీన్ కు చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ శుభాకాంక్షలు

**- బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్ నియామకం**

**- ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు నాయుడు**

**- పవన్ కల్యాణ్, నారా లోకేశ్ నుంచి కూడా అభినందనలు**


**- నితిన్ నియామకంతో ఎన్డీఏ మరింత బలపడుతుందని నేతల ఆకాంక్ష**





**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 14 :**
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నూతన జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా (వర్కింగ్ ప్రెసిడెంట్) నియమితులైన శ్రీ నితిన్ నబీన్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వారు తమ అభినందన సందేశాలను తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ, "బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన శ్రీ నితిన్ నబీన్‌కు నా హృదయపూర్వక అభినందనలు. ఆయన పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను," అని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా నితిన్ నబీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. "బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన నితిన్ నబీన్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. బీజేపీ యువమోర్చాలో సేవలు అందించిన ఆయన, బీహార్ రాష్ట్ర రాజకీయాలు, ప్రజా జీవితంలో చురుకుగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఆ రాష్ట్ర కేబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఎన్డీఏను బలోపేతం చేశారు. ఆ స్ఫూర్తిని నితిన్ నబీన్ మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను," అని పవన్ కల్యాణ్ తన సందేశంలో వివరించారు. ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన నితిన్ నబిన్ గారికి హృదయపూర్వక అభినందనలు. ఈ ముఖ్యమైన బాధ్యతను స్వీకరిస్తున్న ఆయనకు నా శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి బంధంపై లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. జాతి నిర్మాణం కోసం ఎన్డీయే కూటమి యొక్క సమష్టి నిబద్ధత ముందు ముందు మరింత బలపడుతూనే ఉంటుందని ఆయన తన సందేశంలో స్పష్టం చేశారు. మిత్రపక్ష నేతకు కీలక పదవి లభించడం పట్ల లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.


## 'ఉస్తాద్ భగత్ సింగ్' నుండి ఫస్ట్ సింగిల్ వచ్చింది...




**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) డిసెంబర్ 14 :**
గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కలయికలో రూపొందుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి తొలి గీతంగా 'దేఖ్‌లేంగే సాలా' విడుదలైంది. ఈ గీతావిష్కరణ కార్యక్రమం శనివారం సాయంత్రం రాజమండ్రిలో జరిగింది. అభిమానుల కోలాహలం నడుమ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో దర్శకుడు హరీష్ శంకర్, సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్, నిర్మాత నవీన్ యెర్నేని, గీత రచయిత భాస్కరభట్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ శంకర్ మాట్లాడుతూ, 'దేవి శ్రీ ప్రసాద్ అంటే నాకు ఇష్టం. ఆనందం సినిమా చూసి.. ఈ సంగీత దర్శకుడితో జీవితంలో ఒక్కసారైనా పని చేయాలని కోరుకున్నాను. దేవుడు ఒక్కసారి కాదు.. మూడుసార్లు అవకాశం ఇచ్చాడు. భవిష్యత్తులో మరిన్ని సినిమాలకు కలిసి పని చేయాలని కోరుకుంటున్నాను. నిజానికి పవన్ కళ్యాణ్ గారి వల్లే చిత్రీకరణ త్వరగా పూర్తయింది. ఆయన మమ్మల్ని ఊపిరి ఆడనివ్వకుండా షూటింగ్ చేశారు. ఉదయాన్నే కేబినెట్ మీటింగ్ కి విజయవాడ వెళ్ళిపోయేవారు. రెండు రోజులు షూటింగ్ ఉండదేమో అనుకునేవాళ్ళం. కానీ, ఆయన రాత్రి పూట షూటింగ్ కి సమయం కేటాయించేవారు. ఉదయమంతా ప్రజాసేవలో ఉండి, రాత్రి ఫ్లైట్ లో హైదరాబాద్ వచ్చి తెల్లవారుజాము వరకు షూటింగ్ చేసి, మళ్ళీ మంగళగిరి వెళ్ళిన రోజులున్నాయి. 18 గంటలు, 20 గంటలు పని చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ సినిమాకి పవన్ కళ్యాణ్ గారు ప్రాణం పెట్టి పనిచేశారు. కళ్యాణ్ గారు ఎప్పుడూ ఒక్కటే చెబుతుంటారు.. ప్రయత్నంలో లోపం ఉండకూడదని. ప్రయత్నంలో లోపం లేదు కాబట్టే.. అపజయాన్ని చూసి కూడా ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నారు' అని అన్నారు.

## "ది పారడైజ్" మూవీపై మేకర్స్ మరోసారి క్లారిటీ...

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) డిసెంబర్ 14 :**
దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' నాని కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టులలో ఒకటిగా భావిస్తున్నారు. 'దసరా'తో మాస్ ఆడియన్స్‌ను కూడా తనవైపు తిప్పుకున్నఈ కాంబినేషన్, ఈసారి మరింత భారీ స్థాయిలో




ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా ఏకంగా 8 భాషల్లో విడుదల కావడం విశేషం. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళంతో పాటు బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో కూడా ఈ చిత్రం విడుదల కానుంది. పాన్ ఇండియా స్థాయిలోనే కాదు, అంతర్జాతీయంగా కూడా ఈ సినిమాను తీసుకెళ్లాలన్నదే మేకర్స్ లక్ష్యంగా తెలుస్తోంది.ముందుగా నిర్మాతలు ఈ సినిమాను 2026 మార్చి 26న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అయితే ఇటీవల షూటింగ్ ఆలస్యం అవుతోందని, పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఎక్కువ సమయం పడుతుందని, అందుకే ఈ సినిమా అనుకున్న సమయానికి రాకపోవచ్చని, 2026 సమ్మర్‌కి వాయిదా పడుతుందంటూ సోషల్ మీడియాలో వార్తలు విస్తృతంగా ప్రచారం అయ్యాయి. క్లారిటీ వచ్చింది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం కీలక ప్రకటన చేసింది. 'ది ప్యారడైజ్' సినిమా అనుకున్న విధంగానే 2026 మార్చి 26న విడుదల అవుతుందని మేకర్స్ స్పష్టం చేశారు. షూటింగ్ షెడ్యూల్ చివరి దశకు చేరుకుంటోందని, రిలీజ్ డేట్‌లో ఎలాంటి మార్పు లేదని వెల్లడించారు. ఈ క్లారిటీతో సోషల్ మీడియాలో వైరల్ అయిన వాయిదా వార్తలకు పూర్తిగా బ్రేక్ పడింది.

